


**కార్మిక బద్ధ వ్యతిరేకి నరేంద్ర మోదీని సాగనంపుదాం**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 12 జులై , 2026 | పేజీలు : 5

### ఉత్తమ కమ్యూనిస్టులుగా జీవితం గడిపిన

# దొడ్డ సోదరులు ఆదర్శ ప్రాయులు

**సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




**ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు):** తమ యావత్ జీవితాన్ని ఆదర్శ జీవితంగా గడిపిన దొడ్డ నర్సయ్య, దొడ్డ నారాయణరావు ఆదర్శప్రాయులని వారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో జరిగిన స్వాతంత్ర సమరయోధుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి మాజీ ఎంపిపి దొడ్డ నారాయణరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ దొడ్డ సోదరుల త్యాగం నిబద్ధత వల్ల చిలుకూరు గ్రామానికి ప్రతిష్ట పెరిగిందని, వయసు పెరిగినప్పటికీ అన్ని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని, ఇవాళ్ల ప్రపంచ యావత్తు కమ్యూనిస్టు పార్టీ వైపు చూస్తున్నదని ఇటీవల కాలంలో శ్రీలంకలో అధికారంలోకి వచ్చిందని అనేక దేశాలలో ముఖ్యంగా ప్రపంచంలోని 160 దేశాలలో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అది ట్రంప్ కూడా కమ్యూనిస్టులు అంటే భయపడుతున్నాడని, ఇటీవల కాలంలో అమెరికా నగరంలో మేయర్ పదవిని కూడా కమ్యూనిస్టులే గెలుచుకున్నారని వారు ఈ సందర్భంగా ఉదాహరించారు. దోపిడిలేని స్వార్థంలేని ఒక నూతన సమాజం నిర్మించాలంటే అది కమ్యూనిస్టు పార్టీ వల్లనే సాధ్యమవుతుందని, ఈ దేశంలో కమ్యూనిజం లేకుండా చేస్తామని గత 100 సంవత్సరాలుగా అనేక మంది ప్రయత్నాలు చేశారని, వారంతా కాలగర్భంలో కలిసిపోయారని, నేడు మోడి కూడా కాలగర్భంలో కలిసేందుకు అన్ని రకాల గోతులు తవ్వుకుని సిద్దంగా ఉన్నాడని వారు ఎద్దేవా చేశారు. దొడ్డ నారాయణరావు ఒక ఆదర్శ నాయకుడిగా మచ్చలేని ప్రజా నాయకుడిగా పనిచేశారని రాజకీయాలకు అతీతంగా కృషి చేసే వారని, ప్రజా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారని ఏ పార్టీ నాయకులైనా నారాయణరావు గౌరవించారు. ఈ దేశంలో ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ కృషి గొప్పదని ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజల వద్దకు తీసుకుని పోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని అమలు చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉన్నదని వారు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు స్వాగత ఉపన్యాసం చేయగా సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించిన ఈ సభకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, సాహెబ్‌అలీ, బద్దం కృష్ణారెడ్డి, నంద్యాల రామిరెడ్డి, దేవరం మల్లీశ్వరి, బత్తినేని హనుమంతరావు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, బూర వెంకటేశ్వర్లు, చేపూరి కొండలు, దొడ్డ నారాయణరావు కుమారులు దొడ్డ రమేష్‌బాబు, దొడ్డ శ్రీధర్, ఝాన్సీ, డాక్టర్ అందె సత్యం, డాక్టర్ జాస్తి సుబ్బారావు, రావెళ్ల సీతరామయ్య, సిపిఐ సర్పంచులు మండవ జయమ్మ, గుగులోతు లలిత, కడియాల పద్మ, వాడకొప్పుల ఉమా పోతురాజు సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ కాటంరాజు, చిలువేరు ఆంజనేయులు, దొడ్డ నారాయణరావు కుటుంబసభ్యులు, పార్టీ ప్రజా సంఘాల నాయకులు కొండా కోటయ్య, దొడ్డ వెంకటయ్య, రెమిడాల రాజు, పిల్లుట్ల కనకయ్య పాల్గొన్నారు.




## జిల్లాలో భూభారతి రీ-సర్వే .. 70 గ్రామాల్లో సర్వేకు సిద్ధం..

**మంత్రి పొంగులేటికి కలెక్టర్ వివరణ**

**ప్రజాపక్షం/నల్లగొండ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుంచి భూభారతి రీసర్వే చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఖమ్మం నుంచి రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూభారతి రీసర్వే, సాదా బైనామాలు,ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన 70 గ్రామాల్లో రీసర్వే నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గతంలో ప్రజాపాలన, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సర్వే చేస్తామన్నారు. జిల్లాకు ఇప్పటికే కేటాయించిన లైసెన్స్ సర్వేయర్లతో పాటు,మిర్యాలగూడ నక్ష సర్వేలో పనిచేస్తున్న సర్వేయర్లను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు.సర్వేకు అవసరమైన యంత్ర సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లపై మాట్లాడుతూ మొదటి విడత పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, రెండో విడతలో గుడిసెల్లో నివసించేవారికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గుత్తికోయలకు మంజూరైన ఇళ్లను ప్రత్యేక జాబితాలో ఉంచాలని సూచించారు.ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లోజిల్లా నుంచి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ దేవరాజ్, పిడి రాజ్ కుమార్,డిఈఓ సుశీందర్ రావు పాల్గొన్నారు.




## హుజూర్‌నగర్, కోదాడలను తెలంగాణ అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతాం

**మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్**

## వైభవంగా యాదాద్రి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి కొండా సురేఖ, విప్ బీర్ల అయిలయ్య, ఎంపి చామల**

**దేవస్థాన చైర్మన్‌గా మన్నె సత్యనారాయణరెడ్డి బాధ్యతల స్వీకారం**

**భక్తులకు మెరుగైన వసతులే లక్ష్యంగా పనిచేయాలి : ప్రభుత్వ విప్**





## సమాజ మార్పుకు నాగన్న పాటలే స్ఫూర్తి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సమాజ మార్పుకు ప్రజా గాయకుడు, విప్లవ సాంస్కృతిక సేనాని, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ అరుణోదయ నాగన్న పాటలే స్ఫూర్తి అని ఏఐకెఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు అధ్యక్షతన నాగన్న సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. పల్లెపల్లెను సంఘటితం చేసి జనంపాట కామ్రేడ్ నాగన్న హిందుత్వ పాసిస్టు విధానాలను ఎండగట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు మెనిపెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జన జాగరణ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో జన జాగరణ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 13న కోదాడకు జన జాగరణ యాత్ర బస్సు రానున్నదని, ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, కోశాధికారి గుయ్యనిప్రసాద్, కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవరంగుల శ్రీను మృతి బాధాకరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రానికి చెందిన దేవరంగుల శ్రీను మృతి బాధకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించడంతో శనివారం ఉదయం మృతుడి నివాసం వద్ద ఆయన పార్థివ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో దున్నలింగయ్య, నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్‌కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, షేక్ నాజియా, రియాజ్, పల్లపు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, బాణాల నాగరాజు, కాసాని వెంకన్న, ఎలక రామిరెడ్డి, రణబోతు శ్రీనివాసరెడ్డి, కత్తి విజయ్, గుండు విజయరామారావు దేవరంగుల రాము పాల్గొన్నారు.



## చేనేత పూర్వ వైభవానికి కట్టుబడి పని చేస్తా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మొదటి అతిపెద్ద చేనేత సహకార సంఘానికి పోచంపల్లి చేనేత పరిశ్రమ పూర్వ వైభవానికి కట్టుబడి పని చేస్తానని ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు భారత లవ కుమార్ అన్నారు. శుక్రవారం డై హౌస్‌లో జరిగిన సహకార ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన 9 మంది అభ్యర్థుల చేనేత సహకార సంఘం ఎన్నికలలో శనివారం ఆయనను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సీత శ్రీశైలం ప్రధాన కార్యదర్శిగా సూరెపల్లి శ్రీనివాస్ కోశాధికారిగా కోడి బిక్షపతి, మేనేజింగ్ డైరెక్టర్లుగా.కడవేరు చంద్రమౌళి గంజి బసవలింగం,మహేశ్వరం నాగమణి పాలాది జ్యోతి యాదగిరి, భారత వాసుదేవ్ లను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి యూసఫ్ అలీ వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యి నూతన పాల వర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కండేశ్వర స్వామి, దేవాలయం చైర్మన్ డాక్టర్ సీత సత్యనారాయణ, వెంకటరమణ, సిలక్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకింది రమేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, పోచంపల్లి బ్యాంకు డైరెక్టర్ ఏల హరిశంకర్ పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా అంజయ్య



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సూర్యాపేట జిల్లా కమిటి విస్తరణలో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో నూతన నియమకాలు చేపట్టారు. సూర్యాపేట జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా పాలెల్లి అంజయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శిగా గూడెపు వెంకటేశ్వర్లు, మండల యూత్ ఉపాధ్యక్షులుగా గూడెపు నాగరాజు లను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటి, జిల్లా కమిటి అదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటిల తరుపున నూతన సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం చైర్మన్ పిల్లుట్ల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డానపు సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మరాజు ఆంజనేయులు, జిల్లా నాయకులు దుగ్గి వర్మ, హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు తాతరాజు రామలింగం, చింతలపాలెం మండల ఉపాధ్యక్షులు పరిమ వీరయ్య, ఇందిరాల నర్సయ్య, యలమంద, సుందరం వడ్డానపు శ్రీను పాల్గొన్నారు.

## తక్షణమే ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ప్రభుత్వం తక్షణమే ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి ఎంఇఓ, డిప్యూటి డిఇఓ, డైట్ లెక్చరర్ ప్రమోషన్ ఇవ్వాలని పిఆర్‌టియు టిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని భక్తళాపురం గ్రామంలో పిఆర్‌టియు టిఎస్ పెన్‌పహాడ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు ఇవ్వాలని, పిఆర్‌సి అమలు చేయాలన్నారు. ఇన్‌సర్వీస్ టెట్ నిర్వహించి బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంధ్యాల వినోద్, నల్ల శ్రీనివాసులు, కందుకూరి శివశంకర్, నకిరేకంటి రవి, చీకూరి అంజయ్య, యర్రంశెట్టి రవీందర్ బాబు, వస్త్రం నాయక్, పూర్ణచారి, రెడ్య, కోడి లింగయ్య, ఆసియా జాబీన్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రత్యేక ఓటరు విస్తృత సవరణ విధులను నిర్వహిస్తున్న బూత్ లెవెల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు తమ విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో సాగుతున్న సర్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా బాపూజీనగర్‌లోని 105వ నెంబర్ పోలింగ్ స్టేషన్, అలాగే ముత్తిరెడ్డికుంటలోని 98, 99 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను కమిషనర్ సందర్శించారు. అక్కడ సిబ్బంది నమోదు చేస్తున్న రికార్డలను, ఓటరు సవరణ దరఖాస్తులను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. ఓటరు సవరణ ప్రక్రియకు సంబంధించిన పనులను బూత్ లెవెల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గడువులోగా ఈ బాధ్యతలను ముగించడం ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీనివాసు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.




## నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వర్షపునీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు. శనివారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది, ప్రజలతో జల ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తమ ఇల్లు, అపార్ట్‌మెంట్, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భవనాలలో తప్పనిసరిగా వర్షపునీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రస్తుత వానాకాలంలో భూగర్భజలాల మట్టం క్రమంగా తగ్గిపోతున్న ఈనేపథ్యంలో ప్రతి వర్షపునీటి బొట్టును ఒడిసిపట్ల భూమిలోకి ఇంకే విధంగా ఏర్పాటు చేయడం అత్యంత అవసరమన్నారు. మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఓట్లు పోకుండా జాగ్రత్త వహించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** సర్ కార్యక్రమం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఓటును కోల్పోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలోని పాత ఓటర్ల జాబితాను పూర్తిగా పరిశీలించి పార్టీకి చెందిన ఓటర్ల పేరు తొలగించబడకుండా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత బూత్ లెవల్ అభ్యర్థులదన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్‌లో ఓటర్ల నమోదు ప్రక్రియను ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు.

## మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** సూర్యాపేట జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పెన్షనరీ భవనంలో నూతన మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు చింతకుంట్ల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాక మహేష్, కోశాధికారిగా కొండగడపుల వెంకటేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సెక్రటరీ జనరల్ మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కుంభం రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులను కబడ్డీ క్రీడ తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతిభ ఉన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు కెఎస్ఎన్ రాజు, ఉపాధ్యక్షులు పటేల్ నర్సింహారెడ్డి, రామసాని రమేష్, జిల్లా అధ్యక్షులు మోర్తాల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాదంశెట్టి వీరన్న, హనుమంతరావు, సిని క్రీడాకారుడు గుడిపాటి సైదులు, తడకమళ్ళ రవికుమార్, జలంధర్, పరమేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చేయూత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ దాదాపు 25 మంది విద్యార్థులకు కుర్చీలను, పలకలను, ఫైల్స్ ర్యాక్, బెంచీలను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ గడ్డమీది మహోదయ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మబ్బు మహేష్ చేస్తున్న సేవాకార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నగేష్, కారోబార్ గోపాల్, సిమోన్, శ్రీను, శివాజీ, ఫౌండేషన్ సభ్యులు విక్రమ్‌రెడ్డి, భరత్, పరశురాములు, జశ్వంత్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పెన్‌పహాడ్ మండలం మేఘ్యా తండ గ్రామ పంచాయితి పరిధిలోని గంగలి తండలో నిర్మిస్తున్న దేవాలయంకు తనవంతు సహకారంగా ఆర్థిక సహాయంను అందజేసి మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని, దేవాలయాలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కేంద్రాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోతు వరలక్ష్మి వెంకన్న, సిద్ధు, శోభన్, మురళి, రమేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఇటీవల ప్రమాదవశాత్తు లారీ ప్రమాదంలో మృతి చెందిన గంధమల్ల పాండు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ కాటేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కానుగంటి కోమురయ్య ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.12,500 ఆర్థిక సహాయం అందిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, మాజీ ఎంపీటీసీ ఏనుగు నాగిరెడ్డి, యూత్ విభాగం అధ్యక్షులు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్, నాయకులు ఏనుగు బాలకృష్ణ రెడ్డి, మంత్రి దేవులు, మంత్రి ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ప్రజలు సహకరించాలి

**ప్రజాపక్షం/మునగాల:** సర్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో సర్ కార్యక్రమ సమీక్షలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు బిఎల్‌వోలు అందించిన ఫారాలను పూర్తిచేసి తిరిగి అంగన్‌వాడీ కేంద్రంలో ఇవ్వాలన్నారు. ఇప్పటికే కొంతమంది యువత సహకారంతో ఇప్పటికే 1055 ఓట్లకు ఐదు వందలకు పైగా ఆన్‌లైన్ పూర్తి చేశామని, త్వరలో అర్హులైన వారికి ఓటు ఆన్‌లైన్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వో ఉమా, పంచాయతీ కార్యదర్శి గంధ్ర బాలరాజు, రెవిన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శిగా రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఐఎన్‌టియూసి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మేకల రాజేందర్‌రెడ్డి నల్గొండ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించబడినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సుమారు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి మేకల రాజేందర్‌రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించబడడం వలన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మేకల రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్ము మహేష్‌కుమార్ గౌడ్, సినియన్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు జానారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్, దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చండూరు చేనేత సహకార సంఘం నూతన చైర్మన్‌గా పున్న ధర్మేందర్



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు చేనేత సహకారానికి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో చండూరు పద్మశాలీ సంఘం ప్యానెల్ విజయం సాధించింది. సంఘం లో మొత్తం 749 ట్లు ఉండగా అందులో 669 ఓట్లు పోలయ్యాయి. అందులో 32 ఓట్లు కాలిపోయాయి. విజయం సాధించిన వారిలో పున్న ధర్మేందర్ , గంజి అశోక్ , చెరిపల్లి కృష్ణ , కోమటి వీరేశం , ఏలే శ్రీనివాసులు , తిరందాసు నర్సింహులు , జూలూరు వెంకటేశం విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి మహ్మద్ ఆలీ ప్రకటించారు. వీరితో పాటు ఇద్దరు మహిళ అభ్యర్థులు గుర్రం కవిత, తిరందాసు సుధ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. విజయం సాధించిన 9మంది డైరెక్టర్లు శనివారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా పున్న ధర్మేందర్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వైస్ చైర్మన్‌గా చెరుపల్లి కృష్ణను ఎన్నుకున్నారు. . నూతనంగా ఎన్నికైన చైర్మన్ పున్న ధర్మేందర్‌కు అభినందనలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కోడి వెంకన్న, గుర్రం బిక్షమయ్య , కోమటి వీరేశం , చిలుకూరి అశోక్ , పున్న రాజు, పున్న సైదులు , గాలి వెంకటేశం , రావిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సేవలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకమైన, అవినీతి రహితమైన సేవలను అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రమణారెడ్డి సిబ్బందిని ఆదేశించారు. సుందర్‌నగర్ లో ఉన్న ప్రభుత్వ సమీకృత సమాచార కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించి, అక్కడ జరుగుతున్న వివిధ సేవల ప్రక్రియను పరిశీలించారు. కార్యాలయంలోని కంప్యూటర్ రికార్డులను, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, ఎలాంటి జాప్యం లేకుండా సులభంగా చేర్చడంలో ఈ సర్ కేంద్రాలు కీలక భూమిక పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రికార్డుల కంప్యూటరీకరణ ప్రక్రియను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ద్వారా పనుల్లో జాప్యాన్ని నివారించవచ్చని సూచించారు. విధులను సక్రమంగా నిర్వహించకుండా, కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, ఐటీ సిబ్బంది ,కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ సక్రమంగా బాధ్యతగా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఆల్బెండజోల్ మాత్రల పంపిణీలో పాల్గొనే సిబ్బంది 2సం.ల నుండి 19 సం.ల మధ్య గల వయసు వారందరికీ సక్రమంగా బాధ్యతగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని మండల వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి సూచించారు. రేపటి నుండి జాతీయ నులిపురుగుల నివారణ 2026 కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శనివారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్లో పోచంపల్లి మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని అంగన్వాడి కేంద్రాల టీచర్లకు ఆమె శిక్షణను ఇచ్చారు. సోమవారం నిర్వహించే పంపిణీలో ఉపాధ్యాయులు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన వయసు ప్రకారం అందరూ పిల్లలు తప్పక మాత్రలు వేసుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## చేనేత సంఘాలకు ఎన్నికైన నూతన డైరెక్టర్లు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని మూడు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు శుక్రవారం అధికారులు నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో 9 మంది డైరెక్టర్ల కోసం 27 మంది పోటీ చేశారు. అందులో గోశిక స్వామి, పగిడి మర్రి విష్ణు, మెకాని యాదగిరి, సూరపల్లి రాములు, వంగరి రఘు, దోర్యాల అంజయ్య, చిలుకూరి శ్రీను, దువ్వ విజయలక్ష్మి , సంగిశెట్టి అనంత లు డైరెక్టర్లుగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రణయ్ కుమార్ ప్రకటించారు. అలాగే పుట్టపాక గ్రామంలో రెండు సంఘాలకు ఎన్నికలు జరిగాయి. పుట్టపాక సిల్క్ హ్యాండ్లూమ్ సొసైటీ కి జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా కర్నాటి శ్రీనివాస్, కొలను ధనుంజయ, కొలను వెంకటేశ్వర్లు, గజం యాదగిరి, గజం సత్యనారాయణ, గంజి కృష్ణయ్య, దోర్యాల విశ్వేశ్వర్, మిర్యాల శ్రీనివాసులు, రాపోలు బాలసుబ్రమణ్యం, రావిరాల శ్రీనివాస్, గజం యాదమ్మ, మిర్యాల దుర్గమ్మ లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారి రమేష్ బాబు ప్రకటించారు. పుట్టపాక లోని భావన రుషి సహకార సంఘంలో జరిగిందా ఎన్నికల్లో డైరెక్టర్లుగా కొలను సుజాత, గజం మురళి, సామల గణేష్, సారాణి బిక్షమయ్య, గజం పాపయ్య, పిల్లలమర్రి ముత్యాలు, గూడ యాదగిరి, సామల విజయలక్ష్మి , గజం పుష్పలత లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రమాదేవి ప్రకటించారు. ఈ సంఘాలకు చైర్మన్ లను ఎన్నుకోవడానికి మూడు రోజులు అవకాశం కల్పించారు.



## క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాలేజీ వయస్సులోనే విద్యార్థులు తమ జీవితానికి సరైన పునాది వేసుకోవాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల బారిన పడి జీవితాలను అంధకారం చేసుకోవద్దని మిర్యాలగూడ షీ టీం అధికారులు స్పష్టం చేశారు. శనివారం మిర్యాలగూడ బైపాస్ రోడ్డు పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య సదస్సు జరిగింది. జిల్లా ఎస్పీ, రూరల్ సీఐ మంజుల, ఎస్సై వెంకటేశ్వర్లు మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ సదస్సులో షీ టీం ప్రతినిధులు ఏఎస్ఐ ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, మహిళా కానిస్టేబుల్ రాజేశ్వరిలు హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సదస్సులో షీ టీం సభ్యుడు మధు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.2వేలు జరిమానా

**ప్రజాపక్షం/చండూరు:** మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డుపై కాని ,మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైన ఆవులను, మేకలను యదేచ్చంగా , స్వేచ్ఛగా వదిలి పెట్టిన వారి యజమానులకు ప్రతి జంతువుకు 2వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం పశువుల ,మేకల యజమానులకు సూచించారు. చండూరులో స్వచ్ఛగా తిరిగే పశువులు, మేకలు మెయిన్ రోడ్డుపై అడ్డుగా వచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించటం తో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగడంతో పాటు రహదారుల వెంట నాటిన మొక్కలను తింటున్నాయని అన్నారు. తదుపరి తమ పశువుల కోసం , మేకల కోసం వచ్చిన యజమానులకు ప్రతి జంతువుకు 2వేల రూపాలయ తో పాటు అదనంగా పశువుల రవాణా ,సంరక్షణ నిర్వాహణ ఖర్చులను కూడా సంబంధిత యజమానుల నుంచే వసూలు చేయడం జరుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు ఓట్లు పోకుండా జాగ్రత్త వహించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** సర్ కార్యక్రమం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ ఓటును కోల్పోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ పరిధిలోని పాత ఓటర్ల జాబితాను పూర్తిగా పరిశీలించి పార్టీకి చెందిన ఓటర్ల పేరు తొలగించబడకుండా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత బూత్ లెవల్ అభ్యర్థులదన్నారు. ప్రతిపక్షాలు కుట్రపూరితంగా కాంగ్రెస్ కార్యకర్తల ఓట్లను తొలగించే అవకాశం ఉందని అలాంటి అక్రమాలు క్రిందిస్థాయిలోనే బిఎల్‌ఓల దృష్టికి తీసుకువెళ్లి అడ్డుకోవాలన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్‌లో ఓటర్ల నమోదు ప్రక్రియను ఒక ఉద్యమంలా చేపట్టాలని కోరారు.

## దేశాన్ని పాలించే నాయకులు ఎదగాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని దేశాన్ని పాలించే నాయకులుగా ఎదగాలని కళాశాల ప్రిన్సిపాల్ రూప అన్నారు. శనివారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల గురుకుల కళాశాలలో విద్యార్థిని ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యార్థి దశ నుండే రాజకీయ నాయకులుగా నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగాలని క్రమశిక్షణ సేవాభావము పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎన్నికైన విద్యార్థుల నాయకురాలుగా వసుంధర, ఎంపీసీ ద్వితీయ సంవత్సరము పాఠశాల కార్యదర్శిగా పవిత్ర 9వ తరగతి, సాంస్కృతిక కార్యదర్శిగా మనీషా బైపిసి ద్వితీయ సంవత్సరం, అక్షరాస్యత లీడర్‌గా అర్పిత ద్వితీయ సంవత్సరం బైపిసి వారి చేత ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.



## విద్యాధికారికి సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట** :రామన్నపేట మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తంగెళ్ళ సురేందర్ రెడ్డిని టియుటిఎఫ్ రామన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యా వ్యవస్థ బలోపేతం కావడంలో విద్యాశాఖకు, ఎంఈఓకు టియుటిఎఫ్ పక్షాన పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వల్లమల భాస్కర్, ఉయ్యాల భిక్షమయ్య, పాల్వంచ హరికిషన్ పాల్గొన్నారు.

## ఆలయంలో రేకుల షెడ్ నిర్మాణ పనుల ప్రారంభం



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఇంద్రపాలనగరం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఇంద్రపాలముత్యాలమ్మతల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా రేకుల షెడ్ నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు.జియాగూడ వాస్తవ్యులు యెనుముల బుచ్చయ్య స్మారకార్థం వారి సతీమణి యెనుముల సరస్వతి ఆలయం వద్ద రేకుల షెడ్ నిర్మాణం కోసం సుమారు రూ.3,00,000 విరాళం అందించారు. ఆలయ అభివృద్ధి కోసం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కోరిక మేరకు దాత ముందుకు వచ్చి సహాయం చేయడం జరిగింది. శనివారం నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు వడ్లకొండ లక్ష్మి మల్లేశం, వరికుప్పల స్వామి, మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య, మంటి లింగస్వామి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు రవ్వ నర్సింహా, పాలసంఘం చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రామన్నపేట** : మండల పరిధిలోని కుంకుడుపాముల గ్రామానికి చెందినా గొలుసుల శైలజ భర్త అయిన గొలుసుల వెంకన్న(38), వృత్తి వ్యవసాయం, అతనికి తన గ్రామశివారులో వ్యవసాయ భూమికలదు. ఇట్టి భూమిలో బోరు మోటారు వేసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. శనివారం ఉదయం 06.00 గంటల సమయంలో బోరుమోటారు దగ్గర ఊడిపోయిన పైపును పెడుతుండగా ప్రమాదవశాత్తు మోటర్‌కు ఉన్న కరెంటు వైరు తగలడంతో కరెంటు షాక్ తగలి చనిపోయినాడని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.సతీష్ తెలిపారు.



# అనర్హులను ఓటరు జాబిత నుంచి తొలగించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎలక్ట్రోరల్ అధికారులు నిష్పక్షపాతంగా నిర్ణయాలు తీసుకోని అనర్హులను జాబితా నుండి తొలగించాలని నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు .తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయాలని కోరుతూ శనివారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఈఆర్ఓ,ఆర్‌డిఓ ను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని ముఖ్యంగా నల్లగొండ నగరానికి సంబంధించి, బయట గ్రామాలకు సంబంధించి అనేక ఓట్లు ఓటర్ జాబితాలో ఉన్నాయని తెలిపారు.గతంలో ఇక్కడ ఉద్యోగాలు చేసిన వారు ఇక్కడే ఓటర్ జాబితాలో ఇంకా కొనసాగుతున్నారని ఓటరు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో గాక వేరే ప్రాంతాలకు ఓట్లు షిఫ్ట్ చేశారని ఇలాంటివన్నీ సరిచేసి తప్పులు లేకుండా ఓటర్ జాబితా తయారు చేయాలన్నా రు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్,కార్పొరేటర్,బాణావత్ దీప్లా,గోపగోని స్వాతి రాజశేఖర్,దండంపల్లి సత్తయ్య, జంగయ్య,గాదె వివేక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సిరిపురం చేనేత సహకార సంఘం నూతన ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లకు సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** సిరిపురం చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సిపిఎం నాయకుడు భారత మృత్యుంజయ, డైరెక్టర్గా ఎన్నికైన జెల్ల శ్రీనాధంలను సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు భారత మృత్యుంజయ మాట్లాడుతూ సహకార సంఘం ఎన్నికల్లో తనను గెలిపించిన సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సబ్సిడీలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానని, గిడ్డంగుల్లో నిల్వ ఉన్న వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రంగుల అద్దకానికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపిన అఖిలపక్ష నాయకులకు, చేనేత కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రాపోలు ప్రభాకర్, కూనూరు వెంకటేశం, మోటే స్వామి, గుంజె సైదులు, దాడి మల్లారెడ్డి, కూనూరు గణేష్, ఎండీ అక్బర్, మార్త భూపాల్ రెడ్డి, కంకల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల సహాయం





**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని ఖానాపురం గ్రామంలో నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు గుండ్లపల్లి శ్రీను ఆధ్వర్యంలో కోదాడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కమిటి సభ్యులు శనివారం హైద్రాబాద్‌లోని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నీలం మధును మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం చేయాలని వారు కోరిన వెంటనే ఆలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు.హైద్రాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మత్స్యశాఖ, క్రీడల మంత్రి వాకిట శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఉన్నటువంటి చెరువుల లీజులను రద్దు చేయాలని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉచిత చేప పిల్లల విషయంపై వారికి వివరించగా వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్రంలో మత్స్యకారుల స్థితిగతులపై గుండ్లపల్లి శ్రీను ఆధ్వర్యంలో మంత్రికి వివరించారు. అనంతరం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం పై చర్చించారు. వారు వెంటనే స్పందించి గుడి నిర్మాణానికి కొంత ఆర్థికసాయం చేస్తానని తెలిపారని అన్నారు. అనంతరం శాసనసభ డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్‌ను కలిసి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంపై వివరించగా వెంటనే 11వేల రూపాయలు అందజేశారు. అంతే కాకుండా తన నిధుల నుండి ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం నాగేంద్రబాబు, గుండ్లపల్లి రామారావు, పిట్టల రాముడు, రెడ్డబోయిన ఉపేందర్, ఖానాపురం సర్పంచ్ కంటు లాజర్, గుండ్లప్లి శ్రీనివాస్, చాపల శ్రీను, గాదె పుల్లయ్య, లింగన్నబోయిన నాగరాజు, రెడ్డబోయిన బాబు పాల్గొన్నారు.

# మట్టిలో కూరుకుపోయిన బోరు మోటారు

**తక్షణమే మట్టి తొలగించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**



**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్‌లోని కమ్మగూడెం వద్ద గ్రామపంచాయతీకి చెందిన బోరు మోటారు మట్టిలో పూర్తిగా కూరుకుపోయింది.దీంతో ఆ ప్రాంతంలోని ఇండ్లకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉంది.స్థానికుల కథనం ప్రకారం, మోటారుకు ఎదురుగా నూతనంగా ఇల్లు నిర్మిస్తున్న యజమాని తన ఇంటి బేస్‌మెంట్‌కు మట్టి పోయించాడు.ఈక్రమంలో పక్కనే ఉన్న గ్రామపంచాయతీ బోరు మోటారు సగానికి పైగా మట్టిలో కప్పబడిపోయింది.ప్రస్తుతం మోటారు పూర్తిగా మట్టిలో పేరుకుపోవడంతో మరమ్మతులు చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి,బోరు మోటారు వద్ద పేరుకుపోయిన మట్టిని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇప్పటికే వేసవి కాలం కావడంతో తాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని, అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆగస్టు 10న దళిత క్రైస్తవుల నిరసన సభ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా సాధనే లక్ష్యంగా పద్మశ్రీ మంద కృష్ణ మాది గ నాయకత్వంలో ఆగస్టు10న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్‌లో నిర్వహించే దళిత క్రైస్తవుల మహా నిరసన సభ ను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ పెద్దమాము డేవిడ్ పిలుపునిచ్చారు. శనివారం నల్గొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్.సి. హోదా సాధన కోసం ఆగస్టు 10 హైదరాబాదులో నిర్వహించే నిరసన సభకు ఉభయ తెలుగు రాష్ట్రాల దళిత క్రైస్తవ బిషప్‌లు,పాస్టర్లు, ఫాదర్లు సిస్టర్లు,సంఘ పెద్దలు,కార్మికులు, ఉద్యో గుల, యువత, మహిళలు,ఎన్‌జివో ప్రతినిధులు,విద్యా సంస్థల యాజమాన్యం, విద్యా ర్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## 14న డిపిఆర్‌సి సాధన ధర్నా

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఈనెల 14న తపస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే డిపిఆర్‌సి సాధన ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బత్తిని భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు.శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిపిఆర్‌సి, సిపిఎస్ రద్దు,ప్రభుత్వ పాఠశాలలు,మోడల్ స్కూల్, రెసిడెన్షియల్,కేజీబీవీ పాఠశాలలలో నెలకొన్న ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యల సాధన కోసం తపస్ రాష్ట్ర శాఖ కార్యాచరణలో భాగంగా ఈనెల 14 న నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

## కొత్త భవనంలోకి పాలకవర్గం



**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండలంలోని గుడిమల్కాపురం గ్రామ పంచాయితీ పాలకవర్గం నూతన గ్రామ పంచాయితీ భవనంలోకి అధికారికంగా ప్రవేశించారు. ఏడాది క్రితమే సుమారు రూ.20లక్షలతో నిర్మాణం పూర్తయిన భవనాన్ని గ్రామసభ, పంచాయితీ సమావేశాల్లో తీసుకున్న ఏకగ్రీవ తీర్మాణం మేరకు ప్రజా వినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్నేడి నరసమ్మ, ఉపసర్పంచ్ మేడిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయ కార్యకలాపాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన భవనంలో గ్రామ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పరిపాలన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంజమ్మ, రాంబాబు, త్రివేణి, చిలకరెడ్డి, మాధవి పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

**ప్రజాపక్షం/నకిరేకల్:** మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పంచభోజన తిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గాదగోని సాయికుమార్ తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పంచభోజనం ఏర్పాటు చేసి పలకలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర స్టేషనరీ పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాచర్ల చంద్రకళ,ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రోజులను రిసార్ట్‌ల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించి బడి అభివృద్ధికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన సైదులు, నాయకులు మాచర్ల యాదగిరి, శనిగారపు లింగయ్య,యార వెంకన్న,పాలడుగు వెంకన్న, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య, భూపతి అనిత పాల్గొన్నారు.



## నేడు వంగపల్లి నుండి కాపురాయిపల్లి రోడ్డుకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మోటకొండూర్** : వంగపల్లి టు ఖపురాయపల్లి వయా మోటకొండూరు మీదుగా డబుల్ రోడ్డు 92 కోట్లతో నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం కోసం నేడు వంగపల్లికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యల చేతుల మీదుల ప్రారంభిస్తారని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు తెలిపారు. మండలంలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మండల మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## పంజాగుట్ట సిఐని కలిసిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/మోటకొండూర్** : పంజాగుట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన జహంగీర్ యాదవ్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తనతోపాటు చిన్ననాటి నుండి తోటి విద్యార్థిగా అన్నింటిలో చురుకుగా ఉండేవారని గుర్తు చేశారు.

## పారదర్శకంగా సర్ ప్రక్రియ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల వ్యాప్తంగా చేపడుతున్న ఎస్ఐఆర్2026 ప్రక్రియను బి.ఎల్.ఓలు పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రావు సూచించారు.శనివారం తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలు,పర్యవేక్షక సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఓటర్ నుంచి పూర్తి చేసిన ఎస్ఐఆర్ ఫారాలను స్వీకరించి,వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరిగినా ఉపేక్షించేది లేదని బి.ఎల్.ఓలు,పర్యవేక్షక సిబ్బందిని హెచ్చరించారు.ఓటర్ల వివరాల సేకరణలో అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు.

## చేనేత కాటన్ సహకార సంఘం అధ్యక్షుడిగా అవ్వారి భాస్కర్

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంతో పాటు పలివెల గ్రామంలో రెండు చేనేత సహకార సంఘాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించగా మునుగోడు చేనేత కాటన్ సహకార సంఘం అధ్యక్షుడిగా అవ్వాలి భాస్కర్,భవాని సిల్క్ సంఘం అధ్యక్షుడిగా చిలువేరు సుదర్శన్ లు ఎన్నికయ్యారు.వారితోపాటు మరి కొంతమంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాటన్ సిల్క్ సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

# చందూరు పోలీస్ స్టేషన్ ముందు యువకుల ధర్నా



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారనే ఆరోపణతో శనివారం చండూరు చెందిన యువకులు పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ధర్నా చేశారు. ఎస్ఐ శివకుమార్ ను సస్పెండ్ చేయాలని యవకులు అక్కడికి చేరుకొని ధర్నా కొనసాగిస్తుండగా చండూరు మాజీ సర్పంచ్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడి గిరిబాబు అక్కడికి చేరుకొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కోడి గిరిబాబు అక్కడ మీడియాతో మాట్లాడుతూ చండూరు ఎస్ఐ విధులు నిర్వహిస్తున్న శివకుమార్ న్యాయం, అన్యాయం చూడకుండా ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నాడని ఆరోపించారు. గత మార్చి నెలలో తుమ్మలపల్లి జాతరలో చండూరు చెందిన యువకుల మధ్య జరిగిన చిన్న గొడువ అది కాస్త చండూరులో కొట్లాటకు దారితీసింది. గొడువలో ఇరు వర్గాల యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి ఒక వర్గం యువకులపైనే కేసు నమోదు చేసి జైలుకు పంపించారని ఆరోపించారు. కేసు సద్దుమనిగిన క్రమంలో గత వారం రోజుల క్రితం జైలుకు వెళ్లివచ్చిన మొగుదాల రవి అనే యువకుడు తన వాస్పప్ స్టేటస్‌లో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్‌కు సంబంధించినది పెట్టుకుంటే దాని విషయంపై రవిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వేదింస్తున్నాడిని రవి తమ మిత్రులకు చెప్పడంతో వారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రవికి మద్దతుగా మాట్లాడటంతో ఎస్ఐ వారిని బయటికి వెళ్లిపోవడంతో అక్కడే వారు ధర్నాకు దిగారు. ఇట్టి విషయం తెలుసుకున్న సిఐ రాము తమ సర్కిల్ పరిధిలోని మునుగోడు ,కనగల్లు ఎస్ఐలు చండూరు పిఎస్‌కు చేరుకున్నారు. మునుగోడు ఎస్ఐ ధర్నా నిర్వహిస్తున్న కోడి గిరిబాబుతో మంతనాలు జరిపి ధర్నాను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుషిపాక వాసు, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్ , మొగుదాల సత్తమ్మ వెంకన్న , పున్న సైదులు, తాందర్ రవి యువకులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడుతాం




**ప్రజా పక్షం/నకిరేకల్** : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పిలుపునిచ్చారు.శనివారం పట్టణంలోని కేఆర్ ట్రస్ట్ భవన్ లో సిఐటియు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈసందర్భంగా సీఐటీయూ జెండాను జిల్లా సీనియర్ నాయకులు పరిపూర్ణాచారి ఆవిష్కరించగా, తరగతులకు ప్రిన్సిపాల్‌గా లకపాక రాజు వ్యవహరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత,గతంలో పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా 12 గంటల పని విధానాన్ని తెస్తోందని ఆరోపించారు.ఈ విధానం కార్మికులకు ఉరితాళ్లుగా మారబోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం, రాష్ట్ర కమిటీ సభ్యులు చిన పాక లక్ష్మినారాయణ, నకిరేకల్ మండల కన్వీనర్ ఒంటెపాక వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు దండం పల్లి సత్తయ్య,చింతపల్లి బయన్న, భూలక్ష్మి, పెంజర్ల సైదులు, వివిధ మండలాల కన్వీనర్లు జిట్ట నగేష్,ఆది మల్ల సుధీర్, చెరుకు జానకి, బి.అరుణ జ్యోతి, వెంకన్న,జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, ముత్యాలు,మారం దయానంద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సర్పంచ్ సమీక్ష



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులతో శనివారం గ్రామ సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పురోగతి, ఇప్పటివరకు జరిగిన పనులను సమీక్షలపై చర్చించారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరగా నిధులు విడుదల చేయడం సాంకేతిక సహాయ నిర్మాణంలో వస్తున్న సమస్యలపై అధికారులతో చర్చించి, నాణ్యత ప్రమాణాలు ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, లబ్ధిదారులు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే గ్రామ పంచాయతీకి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వామి గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మణవెల్లంల పద్మశాలి సహకార సంఘం అధ్యక్షుడిగా రఘుపతి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : మండలంలోని బ్రహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చెరుపల్లి రఘుపతి పద్మశాలి సంఘం సహకార సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరే శం రఘుపతికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్,పబ్బతి వెంకట్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు గౌడ్, సత్తు సత్తయ్య,జెర్రిపోతుల భారత్ గౌడ్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## నేడు రైల్వే ఫ్లైఓవర్‌ను ప్రారంభించనున్నా మంత్రి కోమటిరెడ్డి

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : మండలంలో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఆదివారం రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు గాయం శ్యాంసుందర్ రెడ్డి,జెర్రిపోతుల భరత్ గౌడ్,సత్తు సత్తయ్య పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె(ఐజెయు) కార్యవర్గ సభ్యుడిగా మహేందర్



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : టీయూడబ్ల్యూజే (ఐజెయు) మండల మండల కార్యవర్గ సభ్యుడిగా ఆందోజు మహేందర్ (ప్రజాపక్షం) ను నియమిస్తూన్నట్లు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డిలు తెలిపారు.నూతనంగా నియమితులైన మహేందర్ మండల కమిటీని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా నాయకత్వం ఆకాంక్షించింది.ఈ సందర్భంగా మహేందర్‌కు పలువురు నాయకులు, జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

## దైవ చింతనతో ప్రశాంతత



**ప్రజాపక్షం/డిండి;** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్ద్య రమేష్ నాయక అన్నారు. శనివారం మండలంలోని ఖానాపూర్ గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని ఇచ్చిన మాట ప్రకారం గుడి నిర్మాణానికి సహకరించి నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఖానాపూర్ గ్రామ పంచాయతీ ప్రజల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బిఆర్ఎస్ నాయకులు జయంత్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, భాషా, సాయి, శ్రీను, సైదులు, వెంకటేష్, బాలాజీ, ఉప సర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలో రోడ్డు వెడల్పు పనులకు అధికారులు స్పందించారు. రోడ్లు,భవనాల శాఖ అదికారి టాటా హిటాచితో వచ్చి పనులను పరిశీలించి ప్రారంభించారు.గత 10 రోజులుగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలు,నిరసన కార్యక్రమాల్లో సిపిఐ, బిఆర్ఎస్,బిజెపి, సిపిఎం ,టిడిపి,జనసేన,డిఎస్‌పి భీమ్ ఆర్మీ, పార్టీల కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని సహకరించారు.దీక్షతో చేసిన పోరాట ఫలితంగానే పనులు ప్రారంభమయ్యాయని అఖిల పక్ష నాయకులు చిరుమర్తి యాదయ్య తెలిపారు.ప్రజల సమస్యల పట్ల అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.